# అడిగినంత ఇస్తే కానీ

# ఇల్లు ఇళ్ల స్థలాలు రిజిస్ట్రేషన్ కావు

- రిజిస్ట్రేషన్‌కో ఓ రేటు..!
- సంగారెడ్డి జిల్లా జోగిపేట గ్రామం అందోల్ మండలం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి దందా...?
- సంగారెడ్డి జిల్లా అందోల్ మండలం సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అవినీతి దందా రాజ్యమేలు తోంది. అడిగినంత ఇస్తే కానీ ఇళ్లు, ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ కావడం లేదు...?
- ఔట్ సోర్సింగ్ సిబ్బంది, డాక్యుమెంట్ రైటర్ల ద్వారా ముడుపులను పుచ్చుకుంటున్నారు అని జిల్లాలో గుసగుసలు...?
- కొన్ని పెద్ద రిజిస్ట్రేషన్లపై ఏకంగా రూ.50000 రూపాయల నుండి 100000 లక్ష పైనే దండుకుంటున్నట్లు సమాచారం.
- రిజిస్ట్రేషన్ ఫీజుతో పాటు ఎస్ ఆర్వో, సిబ్బంది వాటా ముట్టజెప్పితేనే రిజిస్ట్రేషన్ పని పూర్తవుతోంది.






స్టేట్ బ్యూరో ప్రత్యేక కథనం 2 మే 9 (మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక) :రిజిస్ట్రేషన్‌కో రేటు..! సంగారెడ్డి జిల్లా అందోల్ మండలం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి దందా సంగారెడ్డి జిల్లా జోగిపేట గ్రామం సబ్ రిజిస్టార్ కార్యాలయంలో అవినీతి రాజ్యమేలుతోంది. అడిగినంత ఇస్తే కానీ ఇళు ్లు, ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ కావడం లేదు. ఔట్ సోర్సింగ్ సిబ్బంది, డాక్యుమెంట్ రైటర్ల ద్వారా ముడుపులను పుచ్చుకుంటున్నారు అని జిల్లాలో గుసగుసలు. కొన్ని పెద్ద రిజిస్ట్రేషన్లపై ఏకంగా రూ. 50000 వేల రూపాయల నుండి 100000 రూపాయల పైనే దండుకుంటున్నట్లు సమాచారం. రిజిస్ట్రేషన్ ఫీజుతో పాటు ఎస్ ఆర్వో, సిబ్బంది వాటా ముట్టజెప్పితేనే రిజిస్ట్రేషన్ పని పూర్తవుతోంది.సంగారెడ్డి జిల్లా అందోల్ మండలం సబ్ రిజిస్టార్ కార్యాలయంలో అన్నీ సక్రమంగా ఉన్నా.. ఏదో ఒక తిరకాసు పెడుతూ భారీగా రిజిస్ట్రేషన్లపై దండుకుంటున్నట్లు సమాచారం. రిజిస్ట్రేషన్ ఫీజుతో పాటు ఎస్ ఆర్వో, సిబ్బంది వాటా ముట్టజెప్పితేనే రిజిస్ట్రేషన్ పని పూర్తవుతోంది.ఎస్ ఆర్వో డాక్యుమెంట్ రైటర్లను ఏజెంట్లుగా పెట్టుకొని దందా సాగిస్తున్నారనే ఆరోపణలున్నాయి. మొత్తానికి పైసలిస్తే కానీ.. పనికావడం లేదు. పని త్వరగా పూర్తికావాలంటే అధికారుల చేతులు తడపాల్సిందే.అసలు ఎలాంటి రిస్క్ లేకుండా పేపర్ వర్క్ స్మూత్‌గా అయిపోవాలంటే మధ్యవర్తులను సంప్రదించాల్సిందే. ప్రతీ పనికి ఓ రేటు ఫిక్స్ చేసి మరీ కార్యాలయ అధికారులు మధ్యవర్తులను నియమించుకుని అడ్డగోలుగా దండుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మొత్తంగా సంగారెడ్డి జిల్లా అందోల్ మండలం సబ్ రిజిస్ట్రేసన్ కార్యాలయంలో మూడు లంచాలు.. ఆరు అక్రమాలుగా అవినీతి వర్ధిల్లుతోంది. కార్యాలయంలో వివిధ సేవలకు సమయపాలన అంటూ లేకపోవడం గమనార్హం.భూముల దస్తావేజుల రిజిస్ట్రేషన్లు చేసేందుకు గరిష్టంగా 24 గంటల సమయం పడుతుండగా, కంప్యూటరైజ్డ్ ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్ (ఈసీ) జారీకి గంట, అలాగే ఈసీ నకలు మ్యానువల్‌గా ఇచ్చేందుకు 24 గంటలు, పెళ్లిళ్ల రిజిస్ట్రేషన్‌కు గంట, పెండింగ్ డాక్యుమెంట్లు ఇచ్చేందుకు ఒక రోజు, పెండింగ్ డాక్యుమెంట్లు సెక్షన్ 47-ఏ కింద జారీ చేసేందుకు 7 రోజులు, భూముల మార్కెట్ వాల్యువేషన్ సర్టిఫికేట్లు ఇచ్చేందుకు గంట సమయం కేటాయిస్తూ సిటిజన్ చార్టులో పేర్కొన్నారు. అయితే ఇవ్వన్ని నామమాత్రమే. అదనంగా ముడుపులు చెల్లిస్తేనే పనులు జరుగుతాయి. లేకుంటే రోజుల తరబడి కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తోందని సంగారెడ్డి జిల్లా అందోల్ మండలం జోగిపేట గ్రామం వాసులు పేర్కొంటుండటం గమనార్హం.చేయి తడపాల్సిందే..!

సంగారెడ్డి జిల్లా మండల కేంద్రంలో ఇబ్బడి ముబ్బడిగా వెంచర్లు వెలుస్తున్నాయి. వాటికి ఎటువంటి అనుమతులులేవు. ఇది సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం అధికారులకు కాసులు కురిపిస్తోంది. ప్లాట్‌కు రూ.50000 వేల రూపాయలు ఇస్తే చాలు, ఇలాంటి అభ్యంతరాలు లేకుండా,నిబంధనలను తుంగలో తొక్కి, ఎంచక్కా రిజిస్ట్రేషన్లు చేస్తున్నట్లు సమాచారం. కార్యాలయంలో చేయి తడపందే ఏ పనీ జరగడం లేదు. అని జిల్లాలో గుసగుసలు ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి అక్రమ రేజిస్ట్రేషన్లు చేస్తూ వసూళ్ళకి పాల్పడుతున్న రిజిస్టార్ పై తగిన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతున్న అందోల్ మండలం ప్రజలు... కోరుతున్నారు(వేచి చూడండి మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సంగారెడ్డి జిల్లా అందోల్ మండలం సబ్ రిజిస్టార్ అక్రమ వసూళ్ళ వివరాలు అతి త్వరలో మీ ముందుకు ఎపిసోడ్ 3 )






